# 35

# దేవుని సాక్షులు

## (11:3-6)

గత మూడు పాఠాల్లో ఆరవ, ఏడవ బూరల మధ్యగల విరామమును మనం పఠించుతున్నాం, బాధింపబడే కాలంలో సంఘం ఏమి చేస్తూ ఉండాలో ఆలోచిస్తున్నాం. దేవుని ప్రజలకు యివ్వబడిన రెండు ప్రత్యేకమైన సవాల్లు యివ్వబడ్డాయి: (1) దేవుని వాక్యమును అభినందించడం, దాన్ని సొంతం చేసికొనడం (10:1-11), (2) ఆ వాక్య ఆధారంగా బహు ఎక్కువగా స్వపరీక్ష చేసికొనడం (11:1, 2). ఈ పాఠంలోను, తరువాత దానిలోను మూడవ సవాలును మనం చూస్తాం: (3) పర్యవసానాలు ఏవైనా ఆ వాక్యాన్ని ఉపదేశించడం, ప్రకటించడం.

ఈ పాఠం యిద్దరు సాక్షుల పఠనాన్ని ప్రవేశపెడుతుంది. ప్రకటనకు పరిచయ భాగంలో, ఈ గ్రంథంలోని మూడు రకాల విజయ సందేశాన్ని ఉదహరించడానికి యిద్దరు సాక్షుల కథనాన్ని నేను ఉపయోగించాను: (1) మేలు కీడుల మధ్య సంఘర్షణ; (2) మేలు ఓడిపోయినట్టు కన్పించడం; (3) మేలుకు అంతిమ విజయం చేకూరడం.[1] దేవుని సాక్షిగా నీవు తెలిసికొనవలసిన అయిదు వాస్తవాలపై దృష్టి నిలిపి, వేరొక పంథాను నేను యిప్పుడు ఉపయోగింప కోరతాను. నీవు ఈ అయిదు వాస్తవాలను నేర్చుకొనియుంటే, పర్యవసానాలు ఏవైనా ఉపదేశించే – ప్రసంగించే సవాలును నీవు ఎదుర్కొనగలవు. మొదటి మూడు వాస్తవాలు ఈ పాఠంలో చూపించబడతాయి.

### దేవుడు నిన్ను మెచ్చుకుంటాడు (11:3, 4)

నీవు నీ విశ్వాసాన్ని గూర్చి "సాక్ష్యమిస్తే," దైవికమైన పనిని గూర్చిన భావన నీకు అవసరం. "దేవుడు నన్ను ఎక్కడ ఉండగోరాడో నేనక్కడ ఉన్నా, ఆయన నన్ను ఏమి చేయ గోరుతున్నాడో నేను దాన్ని చేస్తున్నాననే" ఆలోచనతో నీవు ఒప్పింపబడాలి.

మన లేఖన భాగం యిలా ఆరంభమౌతుంది, "నేను నా యిద్దరు సాక్షులకు అధికారము[2] ఇచ్చెదను" (3వ వ.). హెచ్చరిక సంబంధమైన వివరణ లేకుండగనే యిద్దరు సాక్షులు ప్రత్యక్షమయ్యారు. ఆలయమును కొలత వేయుమని యోహాను ఆజ్ఞాపింపబడిన తోడనే యిద్దరు సాక్షులు రంగ ప్రవేశం చేశారు. ఇది క్రొత్త దృశ్యం కాదు, కొనసాగింపబడేదేనని గ్రహించు. 3వ వచనం "and" అనే పదంతో ప్రారంభమై గత వచనాలతో దీన్ని కలుపుతోంది. కొలత వేయుమని యోహానుకు ఆజ్ఞాపించిన స్వరము యింకను మాటలాడసాగింది.

"(మరియు) నేను నా యిద్దరు సాక్షులకు అధికారము ఇచ్చెదను, మరియు వారు ప్రవచించెదరు" (3ఎ, బి వ.) (పేజీ 121 చూడు). "ప్రవచించడం" దేవుని కొరకు లేక దేవుని పక్షముగా మాట్లాడడం. "సాక్ష్యమిచ్చు" అనే క్రియా వాచకానికి ప్రాథమిక జ్ఞానమును దృఢపరచుట అని అర్థం (11:7 చూడు). Martin Kiddle చెప్పినట్టు, "సాక్షి" అని "తర్జుమా చేయబడిన గ్రీకు పదంలోగల తీవ్రమైన సువాసన ఆంగ్ల పదంలో పోయింది."[3] ఈ పదంలోనుండే మనం "హతసాక్షి" అనే పదాన్ని పొందాం.

ఇద్దరు సాక్షుల సాక్ష్యంలోని విషయాన్ని ఈ లేఖన భాగం మనకు యివ్వదు, కాని "యేసు సాక్ష్యమును" గూర్చి ప్రకటన తరచుగా మాట్లాడుతుంది (1:2, 9; 12:17; 19:10; 20:4) – అంటే, "[యేసు] తన జీవితంలోను, ఉపదేశంలోను, దేవుని మాటకు లేక ఆజ్ఞకు మరణం అనుభవించడం."[4] యేసు ఏ సందేశాన్ని యిచ్చారో, ఆ యిద్దరు అదే సందేశాన్ని ప్రకటిస్తున్నారు. ఇందులో సువార్త సందేశం కూడ చేర్చబడియుండవచ్చు – కాని సువార్తను నిరాకరించినవారు శిక్ష అనుభవిస్తారనే బలమైన సందేశం కూడ అందులో చేర్చబడియున్నట్టు సందర్భం సూచిస్తుంది (11:10).[5] "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును" అని యేసు చెప్పినప్పుడు, "నమ్మనివానికి *శిక్ష విధింపబడునని*" ఆయన తెలిపారు (మార్కు 16:16).

ఆ స్వరం యిలా కొనసాగింది, "వారు ... వెయ్యిన్ని రెండువందల అరువది దినములు ప్రవచింతురు"[6] (3బి, సి వ.). మన గత పాఠంలో "వెయ్యిన్ని రెండువందల అరువది దినములు" అనే అలంకారాన్ని గూర్చి మాట్లాడుకున్నాం. నలువది రెండు నెలలన్నా, 3½ సంవత్సరములన్నా అదే. ప్రకటనలో, "3½" సంవత్సరమనే చిత్రం (ఏడేండ్లలో సగం) కష్టముతోను, బాధతోను, పరీక్షతోను సంబంధం కలిగియున్నట్టు మనం గమనించాం – రేపటి నిరీక్షణ గుప్తం చేయబడింది.[7] ఏదియెలాగున్నా, ప్రస్తుతానికి, మనకు ఆసక్తిని కలిగించేదేమంటే సాక్షులు ప్రవచించిన కాలమెంతో ఆవరణము మరియు పట్టణము జనముల కాళ్లక్రింద త్రొక్కబడేది కూడ అంతే కాలం (11:2). బాధింపబడుతున్న కాలాలలో, దేవుడు తన ప్రజలను దాచియుంచలేదు; ఆయన వారిని సాక్షులుగా నిలబెట్టాడు.

ఈ సాక్షులు "గోనెపట్ట కట్టుకొన్నవారైయుండిరి" (3డి వ.). "గోనెపట్ట" అంటే ముతక గుడ్డ, సాధారణంగా జంతువుల వెండ్రుకలతో నేయబడియుంటుంది.[8] పాపమువలనగాని లేదా నష్టంవలనగాని ఏడ్చేవారు ధరించుకునేవి (యెషయా 22:12; యిర్మీయా 4:8; యోనా 3:5; మత్తయి 11:21) మరియు అవి ప్రవక్తలకు ప్రామాణిక పరికరములై ఉన్నాయి (2 రాజులు 1:8, NIV; యెషయా 20:2; జెకర్యా 13:4; మత్తయి 3:4). పాపులు మారుమనస్సుకు పిలువబడినప్పుడు వారు ధరించడానికి తగిన వస్త్రములైయున్నాయి. దేవుని సందేశాన్ని వ్యాప్తి చేయడానికి దేవుని ప్రజలు అనుభవించే శ్రమలకు అవి గురుతుగా ఉన్నాయి. Leon Morris యిలా అన్నాడు, "లోకాన్ని రక్షణకుగాని లేక వ్యతిరేకతకుగాని కలిదిప్పడానికి సౌఖ్యంగా ఉన్న సంఘానికి ఏ శక్తీ ఉండదు."[9]

"వీరు భూలోకమునకు ప్రభువైన వాని యెదుట నిలుచుచున్న రెండు ఒలీవచెట్లును

దీపస్తంభములునై యున్నారు"[10] అని నాల్గవ వచనం యిద్దరు సాక్షులను వర్ణిస్తుంది. ప్రవక్తయైన జెకర్యానుండి సేకరింపబడిన భాషను ఆది క్రైస్తవులు గుర్తించియుంటారు:

> దూత – నీకు ఏమి కనబడుచున్నదని యడుగగా నేను – సువర్ణమయమైన దీపస్తంభమును దానిమీద ఒక ప్రమిదెయును, దీపస్తంభమునకు ఏడు దీపములును దీపమునకు ఏడేసి గొట్టములును కనబడుచున్నవి. మరియు రెండు ఒలీవచెట్లు దీపస్తంభమునకు కుడిప్రక్క ఒకటియు ఎడమప్రక్క ఒకటియు కనబడుచున్నవని చెప్పి (జెకర్యా 4:2, 3).

జెకర్యాలోని రెండు ఒలీవ చెట్లు యిలా గుర్తింపబడ్డాయి "–వీరిద్దరు సర్వలోక నాధుడగు యెహోవాయొద్ద నిలువబడుచుండువారు" (జెకర్యా 4:14). జెకర్యా గ్రంథంలో ఈ యిద్దరు – అధిపతియగు జెరుబ్బాబెలుగను (జెకర్యా 4:6, 7), అతని జతపనివాడును, యాజకుడునగు[11] యెహోషువగను (జెకర్యా 3:1; 6:11) సాధారణంగా గుర్తింపబడ్డారు.


జెరుబ్బాబెలు రాజైన యెకొన్యా మనుమడు (1 దినవృత్తాంతములు 3:17–19), ప్రభువైన యేసునొద్దకు నడిపించు రాజ వంశమువాడు (మత్తయి 1:12, 13[12]; లూకా 3:27). ఇశ్రాయేలీయులకు రాజ్యం ఉండినట్టయితే, అతడు హక్కుగల రాజై ఉంటాడని అనేకులు నమ్ముతారు. జెకర్యా 4:14లో అతడును యెహోషువయు "అభిషేకింపబడిన వారని" సూచింపబడ్డారు ఎందుకంటే, అటు రాజులును యిటు యాజకులును అభిషేకం పొందుతారు (1 సమూయేలు 10:1; 16:12, 13; లేవీయకాండము 8:12, 30). ("రాజు, యాజకుడనే" భావన నీ మనస్సులో ఉంచుకో; తరువాత మనం దీనికి తిరిగి వస్తాం.)

క్రీ.పూ. 520 ప్రాంతంలో, బబులోను చెరనుండి మొదటిగా తిరిగి వచ్చినవారిలో జెరుబ్బాబెలు, యెహోషువలు జీవించారు.[13] మాదీయులు పారశీకులు బబులోనును పట్టుకున్నప్పుడు, బంధకములో ఉన్నవారిని వారు విడుదల చేస్తూ, తమ స్వస్థలాలకు పంపించుతుండేవారు. జెరుబ్బాబెలు యెహోషువల నాయకత్వంలో దాదాపు 50,000 మంది యూదులు పాలస్తీనాకు తిరిగి వచ్చారు (ఎజ్రా 2:64, 65; హగ్గయి 1:1). వారు యెరూషలేమునకు వచ్చినప్పుడు, వ్యతిరేకత లేచేవరకు వారు దేవాలయ నిర్మాణాన్ని ఆరంభించి కొనసాగించారు; తరువాత వారు నిలుపుచేశారు. పదిహేను సంవత్సరాల తరువాత, ఆ పనిని ముగించేలా పురికొల్పడానికి హగ్గయి, జెకర్యాలనే ప్రవక్తలను దేవుడు వారి మధ్యకు పంపాడు (ఎజ్రా 5:1, 2[14]).


జెకర్యా 4లో రెండు ఒలీవ చెట్లును, దీపస్తంభమును గూర్చిన దర్శనమియ్యబడింది. దేవుని సహాయంతో, ఆయన ఆ అధిపతి చేతికి అప్పగించిన పనిని ముగించేలా అతని సమ్మతింపజేయడానికి ఆ దర్శనం యివ్వబడింది. జెకర్యా 4:6ను గమనించు: "–జెరుబ్బాబెలునకు ప్రత్యక్షమగు యెహోవా వాక్కు ఇదే, శక్తిచేతనైనను బలముచేతనైనను కాక నా ఆత్మచేతనే ఇది జరుగునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చెను."

"గనుక," "ప్రకటన 11లోని యిద్దరు సాక్షులెవరు? అని ఎవరైనా అడుగవచ్చు: వారు జెరుబ్బాబెలు, యెహోషువలా?" ఈ యిద్దరు సాక్షులెవరో గుర్తించే చర్చను

ప్రస్తుతానికి విడిచిపెట్టదాం. అయితే, ప్రస్తుతానికి, వారు జెరుబ్బాబెలు యెహోషువలు కారని నొక్కి చెప్పనివ్వు. పాత నిబంధన రిఫరెన్సుల్లో కొంచెం "తేడా" (తిరుగుడు) చూడు. ప్రకటన ఆలాటిదేదో మాట్లాడుతుంది గాని అదే మాత్రం కాదు. జెకర్యా దర్శనంలో రెండు ఒలీవ చెట్లు ఒక్క దీపస్తంభానికి నూనె సరఫరా చేస్తున్నాయి:



యోహాను దర్శనములో, రెండు దీపస్తంభాలున్నాయి:[15]



అందువలన, యిద్దరు సాక్షులు అంటే అక్షరార్థంగా జెరుబ్బాబెలు, యెహోషువలు కాదని మనం నిశ్చయంగా చెప్పవచ్చు. అయితే, జెరుబ్బాబెలు, యెహోషువలవలె, వారు దేవునిచే ఆజ్ఞాపింపబడినవారును, దేవునిచే బలపరచబడినవారై యున్నారు.

వాక్యాన్ని పంచుకొనడానికి నీవు వెళ్లినప్పుడు, దేవుడు నీకు ఆజ్ఞాపిస్తున్నాడని, నిన్ను బలపరచుతున్నాడని కూడ నీవు గ్రహించాలి. అపొస్తలులు "సాక్ష్యమిచ్చినలాగు" నీవు సాక్ష్యమియ్యలేవు (అపొస్తలుల కార్యములు 1:8) – ఆయన పునరుత్థానాన్ని నీవు కన్నులార చూచినవాడవు కావు (అపొస్తలుల కార్యములు 1:22) – అయితే ఆయన తన వాక్యంలో ఏమి బయలుపరచాడో ఆ "సరిక్రొత్త విషయ పరిజ్ఞానం" – ఆయన నీ జీవితాన్ని ఎలా ఆశీర్వదించాడో ఆ "సరిక్రొత్త అనుభవం" నీకుంది. నీవు దైవప్రేరేపితుడవైన ప్రవక్తవు కావు, కాని కలతచెందిన ఈ లోకంలో నీవు దేవుని పక్షంగా మాట్లాడేవాడవై ఉండాలి (మత్తయి 28:19, 20).

మొదటి శతాబ్దంలో ఎలాగో అలాగే నేడును దేవుని పక్షంగా మాట్లాడేవారు కావాలి. ఆరాధకులు కొలతవేయబడిన మీదట, ఆ విధంగా కాపాడబడతారని గమనించు (ప్రకటన 11:1, 2), భద్రతా స్థలంలో వారు భయపడి దాగలేదు. దేవుని సాక్షులుగా, అధికారం చెలాయించబడే లోకంలో ప్రభువు వాక్యాన్ని పంచుకొనడానికి వారు ధైర్యంగా ముందుకు వచ్చారు (11:2ని; 11:8తో పోల్చి చూడు). ఉప్పు జల్లుకొనే బుడ్డిలోనుండి ఉప్పు

బయటకు రాకుంటే, దానికి ఏ విలువా ఉండదు సరిగదా, తన విశ్వాసాన్ని పంచుకొనడానికి క్రైస్తవుడు నశించినవారితో కలిసియుండకపోతే విలువ ఉండదు.

> ... కేవలం చావక బ్రతికియుండాలనే దానికంటె సంఘానికి ఎక్కువ ప్రాముఖ్యమైనది ఉంది. సాక్ష్యము బలవంతముతో ప్రతిఘటించినప్పుడు సయితం సాక్ష్యమిచ్చుటకు అది లోకంలో ఉంచబడింది. గడియ ఎంత చీకటిగా ఉంటే, అంత ఎక్కువగా సంఘాలు ఏమైయుండాలో అదే అయ్యుండాలి: క్రీస్తు వెలుగును ప్రకాశించు దీపములై యుండాలి.[16]

నీవు సువార్తను పంచుకునేటప్పుడు, నీ జీవితం కొరకైన దేవుని చిత్తములోని అవసరమైన భాగాన్ని నీవు నెరవేర్చుతున్నావు – దేవుడు ఆనందిస్తున్నాడు.

## మనుష్యులు నిన్ను ద్వేషింపవచ్చు (11:5, 10)

విషాదకరంగా, దేవుని చిత్తాన్ని జరిగించినంత మాత్రాన మనుష్యులు నిన్ను అభినందించుతారనో, లేదా నీ సందేశాన్ని మనుష్యులందరు అంగీకరిస్తారనో గ్యారంటీ (హామి) ఏమియు లేదు. నేను ఉపదేశించి బాప్తిస్మమిచ్చిన యువకుడు గుర్తుకొస్తున్నాడు. తన స్నేహితులతో, కుటుంబంతో, తనతోటి పనివారితో తాను కనుగొన్న నూతన విశ్వాసాన్ని పంచుకొంటున్నాడు. వారి తిరస్కారపు స్పందనను రిపోర్టు చేస్తున్నప్పుడు అతని ముఖంలో ఉన్న ఆశ్చర్యాన్ని నేను యిప్పటికిని చూడగలను. సాక్ష్యమిచ్చుటలో నీవు ఎరుగవలసిన రెండవ సత్యమేమంటే, కొందరు నిన్ను వ్యతిరేకిస్తారు, నీకు హాని చేయ ప్రయత్నించవచ్చు కూడ.

ఆ యిద్దరు సాక్షులకు లోకము యొక్క ప్రతిస్పందన ఏమంటే, మనుష్యులు "వారికి హాని కలిగించ" ఆశపడినట్టు వచనం 5, రెండుసార్లు మాట్లాడింది.[17] "వారికి హాని చేయనుద్దేశించినవారు" వారి "శత్రువులుగా" సూచింపబడ్డారు. మేలు కీడులకు మధ్య ఎల్లప్పుడు సంఘర్షణ ఉంటుంది. దోషము సత్యాన్ని ఎల్లప్పుడు వ్యతిరేకిస్తుంది.

ఆ సాక్షులకు హాని చేయాలని మనుష్యులు ఎందుకు కోరుకున్నారో 10వ వచనం కారణం తెలుపుతుంది: "ఈ యిద్దరు ప్రవక్తలు భూనివాసులను *బాధించినందున*." బాధించాలనే ఉద్దేశంతో ఆ వక్తలు ప్రసంగించలేదని నేను త్వరగా అంటాను. వారి ఉద్దేశం ఆత్మలను రక్షించాలని (రోమా 1:16). పైగా, దేవుని వాక్యాన్ని ప్రకటించిన విధానాన్ని బట్టి వారు బాధించలేదు, వారు "ప్రేమ కలిగి సత్యం" చెప్పారని మనం నమ్మవచ్చు (ఎఫెసీయులకు 4:15). హీనంగా ఉండకుండ ఉద్రుతంగా ఉండే అవకాశముంది.

అయితే, మనుష్యులను బాధపరచేది సత్యం – ఎందుకంటె, సత్యం జనులకు అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఎందుకంటె, సత్యం వారి మనస్సాక్షిని కదిలించుతుంది. ఎందుకంటె, సత్యం వారి జీవితాలను శిక్షార్హమైనవిగా చూపుతుంది.[18]

ఈలాటి "బాధింపబడడంతో" లేఖనాలు ఉదాహరణలతో నిండియున్నాయి: రాజైన ఆహాబు ఏలియాను చూచినప్పుడు యిలా అన్నాడు, "ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువాడవు నీవే కావా?" (1 రాజులు 18:17). ఇశ్రాయేలువారి బాధలకు అహాబు యొక్క సొంత

పాపమే మూలం; అయితే రాజునకు సంబంధించినంతమట్టుకు ఏలీ యా అందుకు నిందింపబడాలంటాడు.

తన కామ వికారమైన జీవిత విధానాన్ని బట్టి (అక్రమ సంబంధంగా హేరోదియను పెండ్లి చేసికొనడంతో పాటు), రాజైన హేరోదు బాప్తిస్మమిచ్చు యోహానును చెరసాల పాలు చేశాడు (మత్తయి 14:3; మార్కు 6:17, 19, 22–24) – యోహాను తల పళ్లెములో పెట్టి తనకు యిచ్చేవరకు హేరోదియ విశ్రమించలేకపోయింది.

వారి పారంపర్యాలను ఖండించుటచేత యేసు పరిసయ్యులను "బాధించారు" (మత్తయి 12:14; 15:12; 21:45 చూడు). సభ యెదుట స్తెఫను యొక్క గొప్ప ప్రసంగం – దానికి ముందు సన్హెడ్రిన్కు అపొస్తలుల సందేశం "బాధించింది" (అపొస్తలుల కార్యములు 5:33; 7:54, 57, 58). "నీతిని గూర్చియు ఆశానిగ్రహమును గూర్చియు రాబోవు విమర్శను గూర్చియు" పౌలు గవర్నరుతో చర్చించుచుండగా ఫేలిక్స్ మిగుల భయపడ్డాడు (అపొస్తలుల కార్యములు 24:25ఎ).

తన ప్రకటనను పౌలు క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క "సువాసనకు" పోల్చాడు. తన సువార్తను అంగీకరించినవారికి అది "జీవార్థమైన జీవపు వాసనగాను," నిరాకరించిన వారికి "మరణార్థమైన మరణపు వాసనగాను" ఉన్నట్టు పౌలు తెలిపాడు (2 కొరింథీయులకు 2:14–16). పౌలు మాటలను Eugene Peterson: "... దేవునికి మేము మధురమైన సువాసనను యిస్తున్నాము, రక్షణ మార్గములో ఉన్నవారు దానిని జీవముతో కూడిన మధురమైన సువాసనగా గుర్తిస్తారు. నాశన మార్గములో ఉండువారు మురిగిపోయిన శవము యొక్క కంపుగా దాన్ని ట్రీట్ చేస్తారు."[19]

సత్యముచే మనుష్యులు బాధింపబడినప్పుడు, వారు ప్రతీకారం చేస్తారు. "కొట్టబడిన మనస్సాక్షి తిరిగి కొట్టుతుంది; (కొండెముతో) కుట్టబడినట్టున్న మనస్సాక్షి కుట్టుతుంది"[20] దేవుడు అనుగ్రహించిన ఆదేశానికి మనం లోబడినట్టయితే, మనం క్రూరంగా చూడబడవచ్చు. ప్రభువు తన శిష్యులను యిలా హెచ్చరించాడు: "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు" (మత్తయి 10:22ఎ; మత్తయి 24:9; లూకా 21:17; యోహాను 16:33లను చూడు). "క్రీస్తుయేసునందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించువారందరు హింస పొందుదురు" అని పౌలు బహు స్పష్టంగా చెప్పాడు (2 తిమోతి 3:12).

Robert Mounce యిలా రాశాడు: "దేవుని వాక్యము పట్ల లోకం ఎల్లవేళల వైరుధ్యాన్ని కనుపరచుతోంది," దానితో అతడు ఈ సత్యాన్ని జోడించాడు "దుష్టత్వం పెరుగుతున్న (వృద్ధిపొందుతున్న) లోకంలో సమకాలికంగా ఉంటున్న సంఘం ఎక్కువ భాగం హాయిగా ఉంటున్నదానికి కొంత అక్కర చూపవలసియుంటుంది."[21] Thomas Torrance ఆలాటి భావననే వ్యక్తపరచాడు:

> తన పరిసరాలకు క్రీస్తుయేసు సంఘం ఎందుకు యింత (సౌఖ్యంగా) సులభంగా కూర్చొనియుంది? ఈ దుష్ట ప్రపంచంలో క్రైస్తవులు ఎందుకు కలత చెందని జీవితాలను గడుపుతున్నారు? అది తప్పకుండ ఎందుకంటే మనం దేవుని వాక్యానికి నమ్మకంగా ఉండడం లేదు.[22]

నీకు దేవుడు ఏమి చెప్పుతున్నాడో దాన్ని నీవు చేసినట్టయితే, దానికి నిన్ను ఎవరో ద్వేషిస్తారని నిశ్చయించుకో.

## దేవుడు నిన్ను కాపాడతాడు (11:4-6)

నరులు నీకు హాని చేయవచ్చు, నీవు దేవుని చిత్తంలో నిలిచియున్నట్టయితే దేవుడు నిన్ను కాపాడతాడు అని ఎరుగు.[23]

కాపాడబడడానికి దేవుని ప్రజలు కొలత వేయబడ్డారు (11:1, 2). 5వ వచనంలో, ప్రభువు యొక్క దైవికమైన కాపుదల సింబాలిక్ పదాల్లో యిలా వర్ణింపబడింది: "ఎవడైనను వారికి (ఆ యిద్దరు సాక్షులకు) హాని చేయ నుద్దేశించినయెడల వారి నోటనుండి అగ్ని బయలువెడలి వారి శత్రువులను దహించివేయును గనుక ఎవడైనను వారికి హాని చేయ నుద్దేశించినయెడల ఆలాగున వాడు చంపబడవలెను." ఆ సాక్షులకు హాని తలపెట్టినవాడు తన నాశనమునకే ఆలాగు చేయును.

ప్రాచీన ప్రవక్తను పట్టుకొనవలెనని రాజైన అహజ్యా తన సేవకులను పంపినప్పుడు జరిగిన ఏలియా సంఘటన యిక్కడ గుర్తుకొస్తుంది. రెండు ఏబదిమందిగల సైనికుల గుంపును పరలోకమునుండి అగ్ని వచ్చి దహించింది (2 రాజులు 1:10, 12). దేవుని వర్తమానికునికి గౌరవం చూపిన (చివరి) మూడవ గుంపు రాకముందు అలా జరిగింది. ఏదియెలాగున్నా, ప్రకటన 11:5లో అగ్ని సాక్షుల నోళ్లనుండి వచ్చినట్టుండగా, ఏలీయా దినాల్లో అగ్ని ఆకాశంనుండి దిగి వచ్చింది. ఈ విధంగా ఆ సింబాలిజం దేవుడు మరొక ప్రవక్తకు చెప్పిన ప్రతిపాదనకు సన్నిహితంగా ఉంది: "-వారు ఈ మాటలు పలికినందున నా వాక్యములు వారిని కాల్చునట్లు నీ నోట వాటిని అగ్నిగాను ఈ జనమును కట్టెలుగాను నేను చేసెదను" (యిర్మీయా 5:14).[24] ఆ యిద్దరు సాక్షులచే పలుకబడిన సందేశం "ఈ లోకమునకు కఠినము చేయు నేరారోపణయైయుంది."[25]

అగ్నిని శ్వాసగా విడువగల సామర్థ్యానికి తోడు, "తాము ప్రవచింపు దినములు వర్షము కురువకుండ ఆకాశమును మూయుటకు వారికి అధికారము కలదు. మరియు వారికిష్టమైనప్పుడెల్ల నీళ్లు రక్తముగా చేయుటకును, నానావిధములైన తెగుళ్లతో భూమిని బాధించుటకును వారికి అధికారము కలదు"[26] (6 వ.) అని యోహాను చెప్పాడు.

నీకు బైబిలుతో పరిచయమున్నట్టయితే, ఆరవ వచనం చదివేటప్పుడు, ఏలీయా మోషేలు మనస్సుకు వస్తారు.[27] వర్షము కురవకుండ ఆకాశాన్ని మూసివేయడమనేది ఏలీయా దినములలో 3½ సంవత్సరాలు వర్షము లేమి జ్ఞాపకం వస్తుంది (లూకా 4:25; యాకోబు 5:17). నీళ్లను రక్తముగా మార్చడం, భూమిని తెగుళ్లతో బాధించడం అనేది మోషే ఫరోను ఎదుర్కొన్నదాన్ని గుర్తుకు తెస్తుంది (నిర్గమకాండము 7:17-20; 1 సమూయేలు 4:7, 8 చూడు).

అంటే, ఆ యిద్దరు సాక్షులు అక్షరార్థంగా మోషే, ఏలీయాలని భావమా? ద్వితీయోపదేశకాండము 18:15, 18 మరియు మలాకీ 4:5, 6ల్లో ఉండే వాగ్దానాలను ఆధారం చేసికొని, మోషే ఏలీయాలనే వీరిద్దరు తిరిగి వస్తారని యూదులు నమ్మేవారు. అయినప్పటికిని,

ఏలీయా యొక్క రాక బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క పరిచర్యలో నెరవేర్చబడిందని క్రొత్త నిబంధన తేటగా తెలియజేసింది (మత్తయి 11:11-14; 17:11-13; లూకా 1:13, 17), మరియు మోషేవంటి ప్రవక్తకు సంబంధించిన వాగ్దానం ప్రభువైన యేసునందు నెరవేర్చబడిన సంగతియు తెలిసినదే (అపొస్తలుల కార్యములు 3:19-26). ఈ యిద్దరు సాక్షులు అక్షరార్థంగా జెరుబ్బాబెలు, యెహోషువలు ఎలా కారో అలాగే వారు మోషే, ఏలీయాలు కూడ కారు.[28]

అయితే ఆ యిద్దరు సాక్షులు మోషే ఏలీయాల "శక్తి, తత్వముగలవారై" యున్నారు. మోషే ఏలీయాలవలె వారును దేవునిచేత ఆజ్ఞాపింపబడినవారైయున్నారు. మోషే ఏలీయాలవలె వారును దేవునిచే బలపరచబడినవారైయున్నారు. అత్యంత ప్రాముఖ్యమైనది, మోషే ఏలీయాలవలె వారు జయించువారై యున్నారు. ఫరో మోషేను ఆపలేకపోయాడు, రాజైన ఆహాబు ఏలీయాను నాశనం చేయలేకపోయాడు. అలాగే, డొమిషియన్ యొక్క ఏ ప్రయాసయైనను - లేదా భూ సంబంధమైన మరి ఏ యితర అధికారమువలనైనను - దేవుని ఉద్దేశాలను నెరవేర్చుకొనకుండునట్లు దేవుని సాక్షులను ఆపలేరు.

ప్రకటన 11:5, 6లోని భాష అలంకారమైనదేగాని అక్షరార్థమైనది కాదని నేను యిక్కడ ఆగి తిరిగి నొక్కి చెప్పవలసియుండవచ్చు. సంఘము యొక్క ఆరంభ దినాల్లో సయితం - క్రైస్తవ సాక్షుల నోట అగ్ని ఎన్నడూ బయలువెడలలేదు సరిగదా, వారు వర్షపు లేమిని కలుగజేయనూ లేదు, నీటిని రక్తంగా మార్చనూ లేదు. ఆయన వాక్యాన్ని ప్రకటించడంలో దేవుని సాక్షులు దేవునిచే బలపరచబడ్డారనే ఒకే పాయింటును సూచిస్తుంది; అది నాడైనా నేడైనా. నేడు, మనకు అద్భుత శక్తులు లేవు. అయినప్పటికి, దేవుడు "మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటికంటెను అత్యధికముగా చేయ శక్తిగలవాడై" ఉన్నాడు (ఎఫెసీయులకు 3:20).

ఓర్పులేని ఒక స్వరాన్ని నేను వింటున్నా: "విషయాన్ని నీవు సుదీర్ఘంగా దాటి వేస్తున్నావు. ఆ యిద్దరు సాక్షులు నిజంగా జెరుబ్బాబెలు, యెహోషువలు లేదా మోషే ఏలీయాలు కాకుంటే, యింతకు వారెవరు?" వారి గుర్తింపుకు సంబంధించి, "సలహాల కొరత ఏమీలేదు"[29] "అభ్యర్థుల జాబితాకు" అంతమూ లేదు.[30]

ఈ యిద్దరు సాక్షులను అక్షరార్థమైన వ్యక్తులుగా గుర్తించడానికి వ్యాఖ్యానకర్తలు బహుగా ప్రయాసపడ్డారు. పేతురు, పౌలువంటి అక్షరార్థమైన పూర్వకాలపు యిద్దరు వ్యక్తులు అని కొందరు చెప్పనిష్టపడ్డారు. ప్రస్తుతంలో యిద్దరు అక్షరార్థమైన వ్యక్తులుగా మరికొందరు చెప్తారు (మతాచార పద్ధతిననుసరించే గుంపుల నాయకులు తామే ఈ సాక్షులమన్నట్టు చెప్పుకుంటారు). భవిష్యత్ కాలంలో యిద్దరు అక్షరార్థమైన వ్యక్తులున్నట్టు కొందరు నిశ్చయంగా చెప్తారు; వెయ్యేండ్ల పరిపాలనావాదులైతే, వారు ఊహించిన ఏడేండ్ల శ్రమ కాలంలో దేవుని కొరకు మాట్లాడే అక్షరార్థమైన యిద్దరిని దేవుడు లేపుతాడని అంటారు.

ఆది క్రైస్తవులను ఆదరించడానికి బదులు ఈలాటి వ్యాఖ్యానాలు వారిని వేదించడానికి ప్రకటన గ్రంథాన్ని త్రిప్పివేస్తాయి. ప్రకటన "నమ్మకస్థులైనవారికి చావు బ్రతుకుల సందేశమే గాని," చిక్కు ప్రశ్నను పరిష్కరించనుద్దేశించింది కాదని Kiddle కామెంట్స్ గుర్తు చేస్తాయి[31]:

> తమ విశ్వాసము నిమిత్తం చనిపోబోయేవారికి యోహాను వ్రాస్తున్నాడు; ... వాస్తవానికి, సంఘంమీద సామ్రాజ్య సంబంధమైన హింసా ఖడ్గము యొక్క విపత్తు దిగి వచ్చినప్పుడు ఏమి సంభవింపనైయుంది? అనే గొప్ప ప్రశ్న క్రైస్తవులను ఎదుర్కొంటున్న కాలాల్లో జవాబుగా అతడు వ్రాశాడు.[32]

ఈ సాక్షులు అక్షరార్థమైన యిద్దరు వ్యక్తులనే విషయాన్ని అజ్ఞానం అని చెప్తూ, యితర వ్యాఖ్యానకర్తలు – సింబాలిక్ ప్రాధాన్యతను నిర్బంధపరుస్తారు. అయితే, యిద్దరు అనేదాన్ని అక్షరార్థంగానే వ్యాఖ్యానించాలంటారు. ఈ విధంగా అలంకార రూపమైన రెండింటిని, అంటే ధర్మశాస్త్రము, ప్రవక్తలు అని, లేదా పాత, క్రొత్త నిబంధనలని వారంటారు. ఈలాటి వ్యాఖ్యానంలో కొంత సత్యముంది,[33] కాని దాని భావం వీటన్నిటి కంటే సరళమైనదైయుండవచ్చు.

యోహాను పాఠకుల స్థానంలో నిన్ను నీవు ఉంచుకొని చూడు: ఇద్దరు సాక్షులు సాక్ష్యమిచ్చారు (11:7). ప్రకటన గ్రంథంలో సాక్ష్యమిస్తున్నట్టు మనం చదివియుంటిమా? అవును: "దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును పత్మాసు ద్వీపమున పరవాసినైతిని" అని యోహాను అన్నాడు (1:9; 1:2 చూడు). "దేవుని వాక్యము నిమిత్తమును, తాము ఇచ్చిన సాక్ష్యము నిమిత్తమును" వధింపబడినవారి ఆత్మలు బలిపీఠము క్రింద ఉన్నాయి (6:9). తరువాత అధ్యాయంలో, "దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసును గూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారితో" ఘటసర్పము (సాతాను) యుద్ధం చేయడం మనం చూస్తాం (12:17బి; 12:11 చూడు). సాక్ష్యమివ్వడమనేది ఏర్పరచబడిన కొందరి కార్యం కాదు; అది సంఘ సభ్యులలో ప్రతివాని పనియై ఉంది.

ఇద్దరు సాక్షులు దీపస్తంభాలుగా వర్ణించబడ్డారు (4 వ.). దీపస్తంభాలను గూర్చి మనం చదివియున్నామా? అవును: "... ఆ ఏడు దీపస్తంభములు ఏడు సంఘములు" (1:20). సత్యమైయున్న వెలుగును చాటించుట క్రీస్తు శరీరంలో అవయవమైయున్న ప్రతి సభ్యుని బాధ్యతయైయుంది (మత్తయి 5:14–16; ఎఫెసీయులకు 5:8; ఫిలిప్పీయులకు 2:15; 2 కొరింథీయులకు 4:4, 6).

ఆ యిద్దరు సాక్షులు రాజుకును, యాజకునికిని పోల్చబడ్డారు (4 వ.). (ఈ తలంపును మీ మనస్సులో ఉంచుకోమని నేను చెప్పియున్నాను.) ఏ రాజులను గూర్చియైనను యాజకులను గూర్చియైనను మనం చదివియుంటిమా? అవును: క్రీస్తు మనలను, [అంటే క్రైస్తవులను] తన తండ్రియగు దేవునికి "రాజ్యముగాను యాజకులనుగాను" చేసినట్లు 1:6 మరియు 5:10లోను మనం చదువుతాం.[34] మనము రాజులైన యాజక సమూహమైయున్నాం.

జనులు ఆ యిద్దరు సాక్షులకు హాని చేయ తలపెట్టారు (5 వ.). సాక్ష్యమిచ్చినవారిని జనులు గాయపరచినట్టు మనం చదివియుంటిమా? అవును: యోహాను పరవాసిగా చేయబడ్డాడు (1:9). ఆ కాలంలో సంఘము మహా శ్రమలననుభవిస్తున్నది (1:9; 2:9), అంతకంటే ఘోరమైనవి ముందున్నాయి (2:10; 3:10; 7:14).

ఆ యిద్దరు సాక్షులు చంపబడినట్టు, కొద్ది క్షణాల్లో మనం గమనించబోతాం (11:7). తామిచ్చిన సాక్ష్యం నిమిత్తం ఎవరైనా చంపబడినట్టు మనం చదివియుంటిమా? అవును:

అంతిప తన విశ్వాసము నిమిత్తమై చంపబడ్డాడు (2:13). "తామిచ్చిన సాక్ష్యము నిమిత్తము" యితర క్రైస్తవులు చంపబడ్డారు (6:9). ఇంకను ఎక్కువమంది భవిష్యత్తులో చంపబడతారు (6:11).

"దీనినంతటిని మనస్సులో ఉంచుకొని, మొదటి శతాబ్దపు అద్దాలగుండా"[35] ఈ లేఖన భాగాన్ని చూస్తూ, యోహాను కాలంలోని క్రైస్తవులు ఈ సాక్షులు ఎవరని నమ్మేవారు? వారి మొదటి ఆలోచనలు తమ విశ్వాసం నిమిత్తము ముందుగా చనిపోయిన తన క్రైస్తవ స్నేహితులమీదికి వెళ్లి ఉంటాయి. అటు తరువాత, వారు దాన్నిగూర్చి యింకను ఆలోచిస్తూ ఉంటే, ఆ దృశ్యము తమ సొంత భవిష్యత్తును గూర్చియేనని వారికి తలంపు కలిగియుండదా? ఆ లేఖన భాగం చదువుతుండగా, క్రైస్తవులు గొప్పగా ఒకరివైపు ఒకరు తిరిగి తమ తలలను ఊపడాన్ని నేను ఊహించగలను. సహోదరులు గుస గుసలాడుదురు, "అది మనలను గూర్చియే! అది మనలను గూర్చియే!"

భయంకరమైన యాతన యొక్క శోధనలోగుండా వెళ్లే నమ్మకమైనవారందరికి మొదటి శతాబ్దమందు ఈ యిద్దరు సాక్షులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని నేను ప్రతిపాదిస్తున్నా. ఆపైగా నేను యింకా ఏమి చెప్పుతున్నానంటే, ప్రతి తరంలోను నమ్మకమైనవారికి (ఆ యిద్దరు సాక్షులు) ప్రాతినిధ్యం వహిస్తున్నారని – పర్యవసానమేమైనా సత్యంపట్ల నిలబడ నిష్టపడినవారిని వారు సూచిస్తున్నారు.

"నమ్మకమైన క్రైస్తవులందరికి ఆ యిద్దరు సాక్షులు ప్రాతినిధ్యం యివ్వలేరు – ఎందుకంటే వారు కేవలం యిద్దరే – వందలు వేలకొలది మంది కారు" అని ఎవరైనా ఆక్షేపించవచ్చు. ప్రకటనలోని సంఖ్యలకు సహజమైనట్టు "యిద్దరు" (రెండు) అనేది అక్షరార్థం కాదు, అది సింబాలిక్. ఒక పరిచయ పాఠంలో[36] "రెండు" అనేది బలపరచుటను సూచించు అంకెయని అనుకున్నాం (ప్రసంగి 4:9–11 చూడు). పాత, క్రొత్త నిబంధనలలో, ఒక విషయాన్ని స్థాపించడానికి కనీసం యిద్దరు సాక్షులు ఉండాలి (ద్వితీయోపదేశకాండము 17:6; 19:15; మత్తయి 18:16; 1 తిమోతి 5:19). యేసు తన పనివారిని యిద్దరిద్దరుగా పంపించారు (మార్కు 6:7; లూకా 10:1); ఒకనికి ఏమి లోపించిందో, దానిని మరియొకడు సరఫరా చేయగలడు.

"రెండు" (యిద్దరు) అనేది అక్షరార్థంగా తీసికోకూడదని మన లేఖన భాగంలోని 7వ వచనం నిర్ధారిస్తుంది. "... క్రూర మృగము వారితో యుద్ధము చేసి" యిద్దరు వ్యక్తులను చంపేది "యుద్ధమై" ఉండదు, కాని వందలు వేలను చంపడం యుద్ధం కావచ్చు. "దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసునుగూర్చి సాక్ష్యమిచ్చుచు ఉన్నవారైన ... వారితో" "యుద్ధము" దుష్ట శక్తులు చేస్తున్నట్టు తరువాత అధ్యాయం నొక్కి చెప్పుతుంది (12:17).

ఇప్పుడు కోట్ చేసిన మాటలను జాగ్రత్తగా చూడు: "దేవుని ఆజ్ఞలు గైకొనుచు యేసుని గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవారు" – "హతసాక్షులైనవారు" కాదు, గాని "ఆజ్ఞలు గైకొనుచు ... సాక్ష్యమిచ్చుచున్నవారు." నేను చెప్పేదానిలో ఉన్న ప్రాథమిక సత్యాన్ని కొందరు వ్యాఖ్యానకర్తలు అంగీకరిస్తారు, కాని దాని వర్తింపును హతసాక్షులకే పరిమితి చేస్తారు. సంఘ చరిత్రకారుల ప్రకారం, ప్రతి హతసాక్షియు సూపర్ సెయింట్

అయ్యున్నట్టును – ఈ జీవిత కాలంలో వేరుగా యింకా ఏది చేసినా, తన విశ్వాసాన్నిబట్టి హతసాక్షియైన ప్రతి వ్యక్తి నేరుగా పరలోకానికి వెళ్లనున్నట్టును కొందరు నమ్ముతారు. ఏదియెలాగున్నా, ప్రకటనలో నొక్కి పలికింది విశ్వాసం నిమిత్తం చనిపోయిన దానిమీద కాదుగాని, తమ విశ్వాసం నిమిత్తం చనిపోవ నిష్టపడడం మీదనే (2:10 చూడు).

పర్యవసానాలు ఏమైయున్నప్పటికిని, తన నిమిత్తము సాక్షులైయున్న తన పిల్లల నందరిని కాపాడుతూ దేవుడు వారితోనుండ నిష్టపడతాడని నేను మరల చెప్తున్నా.

## ముగింపు

సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలను చర్చించ మనం మొదలుపెట్టాం. మొదటి మూడింటిని రివ్యూ చేద్దాం: (1) నీవు ఆయనకు సాక్షివైయుంటే దేవుడు నిన్ను మెచ్చుకుంటాడు; (2) నీవు ఆయనకు సాక్షివైయుంటే, మనుష్యులు నిన్ను ద్వేషింపవచ్చు; (3) నీవు ఆయన సాక్షివైయుంటే, దేవుడు నిన్ను కాపాడుతాడు. తరువాత పాఠంలో మిగిలిన రెండు వాస్తవాలు చేర్చబడతాయి.

ముగిస్తుండగా, యథార్థమైన హృదయ పరిశోధనలో కొంత కాలం గడుపు: అవసరమైతే, నీవు నీ ప్రాణాన్ని క్రీస్తుకొరకు పెట్ట నిష్టపడుతున్నావా? నీవు ప్రభువు సంఘములో సభ్యుడవా? దేవుని ఆజ్ఞలను నీవు పాటిస్తున్నావా? "క్రీస్తును గూర్చిన సాక్ష్యాన్ని నీవు నిలుపుతున్నావా?" "అవును" అని నీవు వీటికి బదులు చెప్పగలిగితే, ఆ యిద్దరు సాక్షులచే ప్రాతినిధ్యమియ్యబడిన అద్భుతమైన ఆ గుంపులో భాగస్వామివై యుంటావు. వాక్యముతో నీవు వెళ్లునప్పుడు, దేవుడు ఎంత నిశ్చయంగా జెరుబ్బాబెలు, యెహోషువ, ఏలీయా మరియు మోషేతో ఉన్నాడో అంత నిశ్చయంగా నీతోను ఆయన ఉన్నాడు (మరి ప్రత్యేకించి) జనులు నిన్ను వ్యతిరేకించునపుడు అని నీవు తెలిసికోవాలి. ప్రభువైన యేసు గ్రేట్ కమీషన్ (ఘనత్వముగల ఉత్తరువు) యిచ్చిన తరువాత, ఆయన ఈ వాగ్దానం చేశారు: "ఇదిగో నేను యుగసమాప్తివరకు సదాకాలము మీతో కూడ ఉన్నాను" (మత్తయి 28:20).[37]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ప్రకటన సందేశాన్ని అందించడానికి యిద్దరు సాక్షుల కథ ఆదర్శంగా ఉంటుంది. ఇలా చేయడానికి ఈ పాఠంలో చూపిన పటాలను నీవు పెద్దవిగా చేయవచ్చు – చాక్ బోర్డుమీద గాని, పెద్ద పేపర్‌మీద గాని, లేదా స్క్రీన్‌మీద గాని వేయవచ్చు. 4వ వచనంతో జతకూడడానికి మొదటి పటంలో దీప స్తంభాలు, ఒలీవ చెట్టు సూచింపబడ్డాయి.

4నుండి 6 వచనాలవరకు నీవు మాట్లాడేటప్పుడు, ప్రకటన 11లోని జంటతో గతంలో దేవుని సాక్షులైన యిద్దరిద్దరిని నీవు పోల్చవచ్చు:

| గతంలో దేవుని సాక్షులు | | |
| --- | --- | --- |
| **ప్రజలు** | **శక్తి** | **ఉద్దేశం** |
| జెరుబ్బాబెలు & యెహోషువ | దేవుని ఆత్మ | బలపరచబడ్డారు |
| ఏలీయా (& ఎలీషా) | వర్షం లేమి & అగ్ని | ఎదురాడజాలని |
| మోషే (& అహరోను) | తెగుళు | బాధించడం |

ఈ పాఠాన్ని రాబోయే పాఠాన్ని ఒకటిగా జత చేయవచ్చు.

11వ అధ్యాయానికి యిక్కడ మరొక అప్రోచ్ (పంథా) ఉంది: “నీవు మంచివానిని అణచలేవు”:

A. అతడు దేవుని చిత్తాన్ని జరిగిస్తున్నప్పుడు (3, 4 వచనాలు)
B. అతడు విజయవంతుడైనప్పుడు (3–5 వచనాలు)
C. ఓడింపబడినట్లు అతడు కన్పించినప్పుడు (6–10 వచనాలు)
D. అతడు మానుకోనప్పుడు (11–13 వచనాలు)
   1. అతడు జయించుతాడు (అతడు తిరిగి లేస్తాడు).
   2. మంచి సాధిస్తుంది (వారు దేవుని మహిమపరచారు).

ఇంకొక విధానం “విజయం” మీద కేంద్రీకరించబడుతుంది:

A. ప్రకటించడంలో విజయం (సాక్షులు ఎవరినే మార్చకపోయినా) (3–6 వచనాలు)
B. సంఘర్షణలో విజయం (సాక్షులు చంపబడినా) (7 వ.)
C. అవమానంలో విజయం (సాక్షులు అవమానపరచబడినా) (8–10 వచనాలు)
D. పునరుత్థానంలో అంతిమ విజయం (11–13 వచనాలు)

ఈ విధానం యొక్క పాయింటు విజయం ఈ కథ యొక్క ఆరంభంలోనే కన్పించదు, (“గ్రంథం విజయంతో అంతమౌతుంది”), మధ్యలో ఓటమిలా కనిపించినా, అంతం విజయమే. ఈ కథ విజయంతో కట్టబడింది. ఏమి చేయమని దేవుడు చెప్పాడో దాన్ని మనం జరిగించినట్టయితే – పర్యవసానాలేమైనా, మనం ఎల్లవేళలా విజయవంతులమై ఉంటాం.

## సూచనలు

[1]"మనం జయించాం, దేవునికి స్తోత్రం!" అనే పాఠమును "ప్రకటన, 1వ" పుస్తకములో చూడు. [2]అధికారము అనే పదం తర్జుమాదారులచే చేర్చబడింది. ఆదిమ భాషలో "నా యిద్దరు సాక్షులకు నేను యిస్తాను" అని ఉంది. KJV తర్జుమాదారులు "బలము" అనే పదాన్ని చేర్చారు. దేవుడు సమస్తాన్ని స్వాధీనంలో ఉంచుకొనియున్నాడు అనే వాస్తవముపై నొక్కి చెప్పగలిగింది. [3]Martin Kiddle, *The Revelation of St. John,* The Moffatt New Testament Commentary Series (New York: Harper & Brothers, Publishers, 1940), 194. [4]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse),* The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 162. [5]శాసించే శిక్షా రకముపై ఉదాహరణ కొరకు 14:7, 9–11ను చూడు. [6]"మాసములకు" (11:2) బదులుగా "దినములను" ప్రస్తావించి ఉండొచ్చునని సలహా యివ్వబడింది. ఏలయనగా సాక్ష్యమివ్వడమనేది ఆ దినమున సంభవించేది. [7]ప్రకటనలోని 3½ సంవత్సర (పలు రూపములలో) కాలము అలంకారికమనేది కొందరు నిరాకరిస్తారు. ఈ సంఖ్యను అక్షరార్థంగా తీసికోవాలని వారంటారు. ఈ అభిప్రాయములోని అసమాంతరాలను Jim McGuiggan, "Appendix I: The Chronology of the Millennial View," *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 347-54లో చర్చించారు. [8]ఈ విషయముపైన వివరణకొరకు మీ ప్రాంతములో గోనెపట్ట తయారీకి ఉపయోగించే వాటిని ఉదహరించు. [9]Leon Morris, *Revelation,* rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 144. [10]భూలోకమునకు ప్రభువు అనే ప్రయోగం దేవుడు సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొనియున్నాడు అనేదాన్ని నొక్కి చెప్పుతుంది. ఆయన "యెదుట నిలుచుచున్న" అనేది ఆయన చిత్తమును జరిగించుటకు సిద్ధముగా ఉండుటను సూచిస్తుంది.

[11]మోషే కుడిచేతివాడైన మరియు ఇశ్రాయేలు పిల్లలను తరువాత వాగ్దాన భూమికి నడిపించిన యెహోషువాను కాక బహుశా మరొకతనిని సూచిస్తుంది. [12]యేసుక్రీస్తు వంశావళి KJV పట్టీలో "యెకొన్యా" మరియు "జెరుబ్బాబెలు" పేర్లు ఆంగ్లములో స్పెల్లింగ్‌లో తేడా ఉంది. [13]ఎజ్రా 2నుండి 6వరకు బబులోను చెరనుండి తిరిగి రావడాన్ని తెలుపుతుంది. హగ్గయి పుస్తకాన్ని కూడ చూడు. [14]ఎజ్రా "యెహోషువాను" "యేషూవయు" అని ప్రస్తావించాడు "యేషూవయు" "యెహోషువ" అనేది మరొక రూపములోని వాడుకయైయుంది. [15]ఈ రెండు దర్శనాలలోను మరొక వ్యత్యాసమేమనగా, జెకర్యా దర్శనములో, యాజకుడు మరియు గవర్నర్ రెండు ఒలీవల చెట్లయి ఉండగా దీపస్తంభం దేవుని సందేశాన్ని సూచిస్తుంది (జెకర్యా 4:1–6, 11–14). యోహాను దర్శనంలో చెట్టులును, దీపస్తంభములును ఇద్దరు సాక్షులై ఉన్నారు. [16]G. R. Beasley-Murray, *The Book of Revelation,* The New Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 181. [17]ఆంగ్లములో 5వ వచనములో "if" అనే పదమును "when" అనే అర్థముతో ఉపయోగించారు. [18]పాపులను బాధించే మరొక విధానాన్ని దయ్యముల మిడతలను గూర్చి చదువునప్పుడు చూస్తాం (9:3, 5). బాధ అనేది పాపులపైన పాపము యొక్క ప్రభావమై ఉంది. వాక్య ప్రకటనవలన కలిగిన బాధలాంటిది కాదు, అయితే దానికి తోడ్పడేదైయుంది: పాపమునుబట్టి ముందుగానే బాధింపబడినవారు, వారు చేయునదేదో దేవుని సంతోషపరచనేరదు అని చెప్పబడ్డారు మరియు అలా జీవించవలసినది లేదని చెప్పినప్పుడు వారు కోపగించుకుంటారు. [19]Eugene H. Peterson, *The Message: New Testament With Psalms and Proverbs* (Colorado Springs, Colo.: NavPress Publishing Group, 1995), 441. [20]Myer Pearlman, *Windows Into the Future: Devotional Studies in the Book of Revelation* (Springfield, Mo.: Gospel Publishing House, 1941), 96.

[21]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 227. [22]Thomas F. Torrance, *The Apocalypse Today* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 70. [23]తరచుగా నొక్కి చెప్పినట్లే, ప్రతి విషయములోను దేవుడు మనలను కాపాడడు. మనము వ్యాధి మరియు మరణాలకు లోనగుతాము, అయితే దేవుడు చాలా ప్రాముఖ్యమైనవాటి విషయములో మనలను కాపాడతాడు: ఆయన మన ఆత్మలను కాపాడును. [24]దహించు అగ్నిని గూర్చిన ఈ వచనాలు లూకా 9:54–56తో విబేధించుట లేదు, అక్కడ యాకోబు, యోహానులు మనుష్యులను దహించుటకు ఆకాశమునుండి అగ్ని రాజేయుమని చెప్పినప్పుడు యేసు వారిని గద్దించాడు. ప్రకటన 11లోని మరణం సువార్తను అంగీకరించుటకు నిరాకరించిన దానినిబట్టి

కలిగిన ఆత్మసంబంధమైన మరణం. [25]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 137. [26]"వారికిష్టమైనప్పుడెల్లా" అనేది వారి శత్రువులను వారనుకొన్నప్పుడెల్లా శిక్షించారని దాని అర్థం కాదు. అవసరమైనప్పుడు వారు దానిని చేయగలరనేది ఇక్కడ విషయం. [27]మోషే, ఏలీయాలను ప్రస్తావించటం రూపాంతరం కొండమీద (మత్తయి 17:3) ప్రత్యక్షతను అనేకమంది రచయితలకు జ్ఞప్తికి తెస్తుంది. [28]వచనం 8 "సిలువవేసిన" "వారి ప్రభువును [అంటే, ఇద్దరు సాక్షులకు ప్రభువు]" సూచిస్తుంది. ఆ యిద్దరు సాక్షులు క్రైస్తవులని ఇది సూచిస్తుంది – జెరుబ్బాబెలు, యెహోషువ, ఏలీయా, మరియు మోషే కాదు. [29]Morris, 143. [30]Mounce, 223n.

[31]Kiddle, 193. [32]Ibid. [33]అనేకమంది రచయితలు మోషే ధర్మశాస్త్రానికి ప్రతినిధి అని మరియు ఏలీయా ప్రవక్తలకు ప్రతినిధి అని సూచిస్తూ ధర్మశాస్త్రములోను, ప్రవక్తల వచనములలోను యేసును గూర్చి సాక్ష్యమిస్తున్నాయని అంటారు (లూకా 24:44; యోహాను 5:39). మరికొందరైతే క్రొత్త నిబంధన రచనలు కూడ సాక్ష్యమిస్తున్నాయి అని నొక్కి చెప్తుతారు (యోహాను 20:30, 31ని చూడు). [34]KJVలో "రాజులు" అని ఉంది. [35]W. B. West Jr.'s book on Revelation is titled *Revelation Through First-Century Glasses*, ed. Bof Prichard (Nashville: Gospel Advocate Co., 1997), 85. [36]"ఇక్కడ ఘటసర్పాలుంటాయి!" అనే పాఠాన్ని ప్రకటన, 1వ పుస్తకంలో చూడు. [37]నీవు ఈ పాఠమును ప్రసంగంగా ఉపయోగిస్తే ఒకడు క్రైస్తవుడగుట ఎలాగో నీ శ్రోతలకు తెలుపుట అవసరం (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38; గలతీయులకు 3:26, 27), తప్పిపోయిన దేవుని బిడ్డ ఎలాగు పునరుద్ధరింపబడవచ్చునో తెలుపు (అపొస్తలుల కార్యములు 8:22; యాకోబు 5:16; 1 యోహాను 1:9).


---

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఈ పాఠం ప్రకారం, ఆరు మరియు ఏడు బూరల మధ్యగల విరామంలో సంఘానికి యివ్వబడ్డ మూడు సవాలులేవి?
2. ప్రకటన యొక్క మూడు విధములైన సందేశాన్ని రివ్యూ చేయి. ఇద్దరు సాక్షుల కథలో యిది ఎలా ఉదహరించబడింది?
3. ఈ పాఠం ప్రకారం, సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు ఎరుగవలసిన మొదటి వాస్తవమేమి?
4. "సాక్ష్యము" అనే మాటకు అర్థమేమి? అపొస్తలులవలె మనం పునరుత్థానానికి సాక్షులమైయుండలేము, కాని మనం సాక్షులమైయుండగలమా? సాక్ష్యము అనే మాటకు ఏ "కఠినమైన" ఆంగ్ల పదం గ్రీకు పదంనుండి వచ్చింది?
5. "$3^1/_2$" అనే సింబాలిక్ పదం యొక్క ప్రాథమిక అర్థమేమి? ప్రకటన గ్రంథంలో, "$3^1/_2$" అనేది ఏయే రూపాలను ధరించింది?
6. "గోనెపట్ట" అనేది ఏమి, బైబిలు కాలంలో కొన్నిసార్లు దేనికి దాన్ని ధరించారు? గోనెపట్టను తయారు చేయడానికి మీ ప్రాంతంలో ఏ మెటీరియల్ ఉపయోగిస్తారు?
7. జెరుబ్బాబెలు, యెహోషువల సంఘటనను రివ్యూ చేయి. ఏ విషయంలో నేటి దేవుని సాక్షులు వారివలె ఉంటారు?
8. ఈ పాఠం ప్రకారం, సాక్ష్యమివ్వడాన్ని గూర్చి నీవు తెలిసికొనవలసిన రెండవ వాస్తవమేమి?
9. నీవు సువార్తను పంచుకునేటప్పుడు, ప్రతి ఒక్కరు నీ ప్రయాసను

అభినందిస్తారా? నీవు సహాయం చేయ బూనినప్పుడు ఎవరైనా నిన్ను నిరాకరించారా?

10. నశించిన కొందరిని సువార్త ఎలా బాధిస్తుంది?
11. ఈ పాఠం ప్రకారం, సాక్ష్యమిచ్చుటను గూర్చి నీవు తెలిసికొనవలసిన మూడవ వాస్తవమేమి?
12. నమ్మకమైన దేవుని బిడ్డ ఏ మార్గాల్లో కాపాడబడతాడు – ఏ మార్గాల్లో కాదో చర్చించు.
13. నేటి సాక్షులు ఏ విధంగా మోషే, ఏలీయాలను పోలియున్నారు?
14. ఈ పాఠం ప్రకారం, యిద్దరు సాక్షులు ఎవరికి ప్రతినిధులుగా ఉన్నారు? నీవు ఏకీభవిస్తావా లేదా? ఎందుకు?
15. నీవు ఎరిగిన ప్రతివారికి "సాక్ష్యమియ్య" ప్రయత్నిస్తున్నావా?



**ఇద్దరు సాక్షులు ప్రసంగించుట (11:3)**